
https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 310 | కర్నూలు | శుక్రవారం 22 మార్చి 2024 | పేజీలు 8 | వెల రూ.5.00

Published From Kurnool | Vijayawada | Ananthapuram | Kadapa | Chittor | Nellure | Prakasham | East Godavali | West Godavari | Hyderabad



## ఇండియాలో వేగంగా తగ్గిన సంతానోత్పత్తి

రేటు 6.2 నుంచి 2కి తగ్గిన సంతానోత్పత్తి

ది లాన్సెట్ అధ్యయనంలో వెల్లడి



2లో

## కాంగ్రెస్ ఖాతాల స్తంభన

# ఓ కుట్ర

- ఎన్నికల్లో అడ్డుకునేలా కుట్ర చర్యలు
- కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- ఇసికి తెలిసినా చర్యలు శూన్యం
- బిజెపి ఎన్నికల బాండ్లపై విచారించాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం

|| లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ఖాతాలను స్తంభింప చేశారని, ప్రధాని మోడీ ఇందుకు బాధ్యుడని కాంగ్రెస్ తీవ్రంగా ఆరోపించింది. ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌పై కక్షసాధింపు చర్యలకు దిగారని మండిపడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని వీరంతా మండిపడ్డారు. ||



న్యూఢిల్లీ,మార్చి21 (శ్రీ చక్ర)

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇదని మండిపడ్డారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మండిపడ్డారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాలను వాడుకోకుండా

మిగతా 2లో

## సీ-విజిల్

ఫిర్యాదు బహిర్గతం..

ఇద్దరు ఉద్యోగులు సస్పెండ్




ఏలూరు:(శ్రీ చక్ర)

ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి గురించి వైకాపా నాయకులకు సమాచారం ఇచ్చిన ఘటన ఏలూరు జిల్లాలో చోటుచేసుకుంది. దీంతో ఫిర్యాదును బహిర్గతం చేసిన ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. ఏలూరు జిల్లా చేబ్రోలు గ్రామ సచివాలయం-1 పంచాయతీ కార్యదర్శి బి.వి.రవిచంద్ర, ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ అమృతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ ఉంగుటూరు ఎంపీడీవో శర్మకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

ఏం జరిగిందంటే? ఉంగుటూరు మండలం నల్లమాడు పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురంలో గ్రంథాలయం, వాటర్ ప్లాంటుకు వైకాపా రంగులు ఉండటంతో స్థానికుడు ఫొటోలు తీసి సీ-విజిల్ యాప్‌లో ఈ నెల 19న ఫిర్యాదు చేశారు. ఈ ఫొటోల్లో ఫిర్యాదుదారుడితో పాటు ఆయన స్నేహితుడు కూడా ఉన్నారు. గంటలోపే అధికారులు స్పందించి వాటికి తెల్లరంగు వేయించారు. దాన్ని వైకాపా నాయకులకు పంపించారు. దీంతో ఫిర్యాదుదారుడి స్నేహితుడి సోదరుడికి వైకాపా నాయకులు ఫోన్ చేసి ప్రశ్నించారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్..



2లో

## హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట

మిగతా 3లో




గ్రూప్-1 పై స్టేను ఎత్తివేసిన హైకోర్టు

తీర్పుతో ఎంపికైన ఉద్యోగులకు స్వాంతన

తదుపరి విచారణ వారానికి వాయిదా

అమరావతి,మార్చి21 (శ్రీ చక్ర)

హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. 2018 గ్రూప్ వన్ మెయిన్స్‌ను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ప్రభుత్వం వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇప్పటి వరకు ఎంపికైన ఉద్యోగులు విధుల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. తదపరి విచారణ వారానికి వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రద్దుపై గురువారం ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధిస్తూ.. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు యథావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది. 2018 గ్రూప్ వన్ కింద 167 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చింది




ఏపీపీఎస్సీ. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడుసార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టుని ఆశ్రయించారు. మరోవైపు.. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేశామని వాదనలు

## చంద్రబాబుతో జనసేనాని భేటీ..

ఎన్నికల వ్యూహంపై చర్చ!!



అమరావతి,మార్చి21 (శ్రీ చక్ర)

టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. చంద్రబాబు నివాసానికి జనసేనాని వెళ్లారు. ఇరువురు నేతలు ఎన్నికల వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది. దాదాపు 75 నిమిషాల పాటు వివిధ అంశాలపై సమాలోచనలు చేశారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు కుదిరింది. టీడీపీ 144 స్థానాల్లో పోటీ చేయనుంది. ఇప్పటికే 128 మంది అభ్యర్థులను టీడీపీ చీఫ్ ప్రకటించారు. మరో 16 స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారని తెలుస్తోంది. జనసేన 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. ఆ స్థానాల కేటాయింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఇప్పటికే ఉత్కంఠ వీడింది. జనసేనాని పిఠాపురం నుంచి బరిలోకి దిగనున్నారు. అక్కడ టీడీపీ టిక్కెట్ ఆశించిన వర్మ తొలుత అసమ్మతి గళం వినిపించారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు పిలిచి మాట్లాడిన తర్వాత చల్లబడ్డారు. జనసేనకు రెండు ఎంపీ స్థానాలను చంద్రబాబు కేటాయించారు. ఇప్పటికే కాకినాడ అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్ పేరును పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేనకు మచిలీపట్నం కూడా ఇచ్చారు. ఇక్కడ అభ్యర్థిని పవన్ కల్యాణ్ ఇంకా ప్రకటించాల్సి ఉంది.

మరోవైపు బీజేపీ 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. అలాగే 6 లోక్ సభ నియోజకవర్గాల్లో బరిలోకి దిగనుంది. టీడీపీ 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుంది.

మిగతా 2లో

# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

(మొదటి పేజి (తరువాయి)

చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్ అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేక పోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిందన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు.అంతకుముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆమె అన్నారు. ఎలక్టోరల్ బాండ్లు తీవ్రమైన అంశమని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టే కుట్ర కనిపిస్తోందని, కేంద్రం తీరు సరిగా లేదని, కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారని, కాంగ్రెస్ అకౌంట్లపై ముప్పేట దాడి జరుగుతోందని, అకౌంట్లను ఫ్రీజ్ చేయడమనేది దారుణమైన విషయమని సోనియా గాంధీ మండిపడ్డారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్
అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి 56 శాతం నిధులు వస్తే.. కాంగ్రెస్‌కు 11 శాతం ఫండ్స్ మాత్రమే వచ్చాయన్నారు. బీజేపీకి రూ.వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్‌ల వల్ల బీజేపీ భారీగా లాభపడిందన్నారు. తాము ప్రజల నుంచి న్యాయబద్ధంగా సేకరించిన నిధులను ఐటీ ఫ్రీజ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికార పక్షం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని.. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ల




విషయంలో జరుగుతున్న పరిణామాలు అసాధారణమైనవని, అప్రజాస్వామికమైనవని సోనియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్‌ను అర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రం తీరు సరిగ్గా లేదన్న ఆమె.. కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలిగించాలని కోరారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలహిన పరిచే కుట్రలు జరుగుతున్నా యని చెప్పారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల పక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ది పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమని అన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలు ఉండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారు తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తు న్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

## చంద్రబాబుతో జనసేనాని భేటీ..

(మొదటి పేజి (తరువాయి)

ఎంపీ స్థానాలకు ఇంకా అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించలేదు. ఇప్పటికే వైసీపీ 175 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది. 24 మంది ఎంపీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఒక్క అనకాపల్లి స్థానాన్ని వైసీపీ అధ్యక్షుడు జగన్ పెండింగ్ లో పెట్టారు. ఇప్పుడు ముఖ్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీ అభ్యర్థులపై పూర్తిగా స్పష్టత రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ప్రచారంపైనా ఇరువురు నేతలు చర్చించారని తెలుస్తోంది.

## ఎన్నికల బాండ్ల పూర్తి డేటాను వెల్లడించిన ఈసీ




ఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తన అధికార వెబ్‌సైట్ (%https://www.eci.gov.in%/)లో పొందుపర్చింది.
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌బీఐ సమర్పించిన.. న్యూమరికల్ నంబర్లతో కూడిన బాండ్ల పూర్తి డేటాను ఈసీ గురువారం వెబ్‌సైట్ అప్‌లోడ్ చేసింది. ఈ డేటాలో ముఖ్యంగా రాజకీయ పార్టీలకు ఏయే సంస్థలు ఎంత ఫండ్స్ ఇచ్చాయి? బాండ్ల సీరియల్ నంబర్లు ఇందులో ఉన్నాయి. దాతల విక్రయ వివరాలు, నగదుగా మార్చుకున్న పార్టీల వివరాలను వేర్వేరు డాక్యుమెంట్లలో పొదుపరిచింది.ఇవాళ ఎస్‌బీఐ.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలు సమర్పించిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ సమర్పించిన డేటాలో.. ఎలక్టోరల్ బాండ్లు కొన్నవారి పేర్లు. బాండ్ల నంబర్లు. బాండ్లను నగదుగా మార్చుకున్న పార్టీల పేర్లు. రాజకీయ పార్టీ బ్యాంక్ ఖాతా నంబర్‌లో చివరి నాలుగు అంకెలు. ఏ పార్టీ ఎన్ని బాండ్లను నగదు రూపంలో మార్చుకున్న పూర్తి వివరాలు ఉన్నాయి.ఇక..'బ్యాంక్ అకౌంట్ల భద్రత (సైబర్ సెక్యూరిటీ) విషయంలో రాజకీయ పార్టీల పూర్తి బ్యాంక్ ఖాతా నంబర్లు, కేవైసీ వివరాలు బహిర్గతం చేయటంలేదు. ఎన్నికల బాండ్ల కొనుగోలుదారుల కేవైసీ వివరాలను సైతం భద్రతా కారణాల రీత్యా వెల్లడించటం సాధ్యం కాదు. అయితే రాజకీయ పార్టీలను గుర్తించేందుకు ఆ వివారాలు అవసరం లేదు' అని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఎస్‌బీఐ పేర్కొంది.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్..

ఢిలీ, లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు. ఈడీ అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. తన ఇంటి నుంచి ఆయన ఈడీ కార్యాలయానికి తరలిస్తున్నారు.ఈ సందర్భంగా ఆప్ కార్యకర్తలు అడ్డుకోబోగా.. పోలీసులు వారిని చెదరగొట్టారు

## వైసీపీ అరాచక పాలనని తరిమికొట్టాలి

నెల్లూరు: తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి ఈ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత జనసైనికులకి తగిన గౌరవం ఇస్తామని మాజీ మంత్రి నారాయణ అన్నారు.గురువారం నాడు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు వేమిరెడ్డి, నారాయణ, బీదా రవిచంద్ర, జనసేన పార్టీ నేత మనుక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు. మొదటిసారి సిటీ నియోజకవర్గం నుంచి జనసేన కార్యాలయానికి నారాయణ వెళ్లారు. జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి, కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఇరుపార్టీలు కలిసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నాయని చెప్పారు. సిటీతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 సీట్లు గెలవబోతున్నామని ఇరుపార్టీల నేతలు ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ అరాచక పాలనని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని నారాయణ చెప్పారు.సమన్వయంతో పనిచేస్తాం: మనుక్రాంత్ రెడ్డి
ఈ ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేస్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి(%మీఖఅబనెత్ఖుత్ =వఽఽఎ%) అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన బీజేపీ ఉమ్మడి కూటమితో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజా సేవకుడని ఆయన ఎన్నో దైవ, సేవా కార్యక్రమాలు చేస్తుంటారని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మనుక్రాంత్ రెడ్డి అన్నారు.

# హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట

(మొదటి పేజి (తరువాయి)

వినిపించింది ఏపీపీఎస్సీ బోర్డు. ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. మే 26, 2022న ఒఖఖాఅ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది. దీంతో.. ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది. అయితే.. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో.. మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్వర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్ క్షుణ్ణంగా విచారణ జరిపింది. న్యాయస్థానం బెంచ్‌లో సభ్యులైన జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు. అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది డివిజన్ బెంచ్. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో తుది ఆదేశాలు వచ్చేంతవరకు ఉద్యోగులు తమ తమ ఉద్యోగాల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులకు ఊరట లభించినట్లయ్యింది. మరోవైపు సింగిల్ బెంచ్ తీర్పు ఇవ్వగానే దానికి నానా వక్రభాష్యాలు జోడించి తప్పుడు ప్రచారానికి దిగింది హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులతో అసత్య ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పడ్డట్టయింది. 2018 గ్రూప్–1 కింద 167 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడు సార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకేసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేశామని ఏపీపీఎస్సీ బోర్డు వాదనలు వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వారిలో ఆందోళన మొదలైంది. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరుతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. వాటిని పరిశీలించిన డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను మార్చి 27కి వాయిదా వేసింది. ఏపీలో 167 గ్రూప్–1 పోస్టుల భర్తీకి సంబంధించి 2018 మే 26న ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించింది.

ఈ పరీక్షకు మొత్తం 1,14,473 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 80250 మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వీరిలో పేపర్–1 (జనరల్ స్టడీస్) పరీక్షకు 59,697 మంది అభ్యర్థులు; పేపర్–2 (జనరల్ ఆప్టిట్యూడ్) పరీక్షకు 59,200 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో మొత్తం 8,351 మంది అభ్యర్థులు ప్రధాన పరీక్షకు అర్హత సాధించారు. డిసెంబర్ 12 నుంచి 23 వరకు 'గ్రూప్–1' మెయిన్స్ పరీక్షలను నిర్వహించింది. వీటి ఫలితాలను వెల్లడించి, ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో అభ్యర్థులకి కూడా ఊరట లభించినట్లైంది.

# ఇండియాలో వేగంగా తగ్గిన సంతానోత్పత్తి

న్యూఢిల్లీ,మార్చి21 ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో సంతానోత్పత్తి రేటు(ఫర్టిలిటీ రేట్) పడిపోతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు తక్కువ సంతానోత్పత్తి రేటును ఎదుర్కొంటున్నాయి. ఇదిలా ఉంటే ఇండియాలో కూడా సంతానోత్పత్తి రేటు 1950లో దాదాపుగా 6.2 శాతంగా ఉంటే 2021 నాటికి 2కి పడిపోయినట్లు ది లాన్సెట్ అధ్యయనం తెలిపింది. టోటల్ ఫెర్టిలిటీ రేట్(%ఖీ=%) 1950లో ఒక మహిళకు 4.8 కంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉంది. 2021లో ఒక్కో మహిళ 2.2 పిల్లలను మాత్రమే కలిగి ఉంది. ఈ గణాంకాలు 2050, 2100 నాటికి 1.8, 1.6 శాతానికి తగ్గుతాయని అంచనా వేయబడింది. 2021లో ప్రపంచవ్యాప్తంగా 12.9 కోట్ల పిల్లలు జన్మించారు, 1950లో దాదాపుగా 9.3 కోట్ల నుంచి 2016లో 14.2 కోట్ల పిల్లల జననాలకు తగ్గింది. భారతదేశంలో 1950లో 1.6 కోట్ల కంటే ఎక్కువ సజీవ జననాలు జరిగాయి, 2021లో ఇది 2.2 కోట్ల పిల్లల జననాలు జరిగాయి. 2050 నాటికి ఇది 1.3 కోట్లకు చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం చాలా దేశాలు సంతానోత్పత్తి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అయితే, తక్కువ–ఆదాయ దేశాల్లో మాత్రం ఇప్పటికీ సంతానోత్పత్తి రేటు అధికంగానే ఉంది. ఈ దేశాలు 21 శతాబ్ధంలో కూడా అధిక ఫెర్టిలిటీ సమస్యలను ఎదుర్కొంటోందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పశ్చిమ, తూర్పు సబ్ సహారా ఆఫ్రికాలోని కొన్ని దేశాలు ఇది ఎక్కువగా ఉంది. 2021 నుంచి 2100 వరకు ప్రపంచ సజీవ జననాల్లో తక్కువ ఆదాయ దేశాల వాటా 18 శాతం నుంచి 35 శాతానికి రెట్టింపు అవుతుందని, కొన్ని పేద దేశాల్లో ఎక్కువ మంది పిల్లలు పుడుతారని పరిశోధకులు అంచానా వేశారు. మారుతున్న వాతావరణ మార్పులు, అధిక సంతానోత్పత్తి తక్కువ ఆదాయ దేశాలు తరుచుగా వరదలు, కరువులు కారణంగా ఆహారం నీరు కొరత ఎదుర్కొంటుందని హీట్ రిలేటెడ్ వ్యాధులు, మరణాలు పెరుగుతాయని నివేదిక చెప్పింది. సంతానోత్పత్తి అనేది ఆర్థిక వ్యవస్థలు, భౌగోళిక రాజకీయాలు, ఆహార భద్రత, ఆరోగ్యం, పర్యావరణం ఇలా పలు అంశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పింది. ముఖ్యంగా మధ్య- ఉన్నత ఆదాయ దేశాలకు, తక్కువ ఆదాయ దేశాల మధ్య స్పష్టమైన జనాభా విభజనను చూపిస్తుందని నివేదిక పేర్కొంది. వృద్ధాప్య జనాభా సవాళ్లను పరిష్కరించడానికి ప్రభుత్వాలు నిధులను, ఇతర మార్గాలను గుర్తింకపోతే, ఇది జాతీయ ఆరోగ్య బీమా, సామాజిక భద్రత కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై ఎక్కువ ఒత్తిడి తెస్తుందని నివేదిక హెచ్చరించింది. ప్రపంచ జనాభా నిరంతర క్షీణత వనరులు, కర్బణ ఉద్గారాలపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు పర్యావరణ పురోగతికి అవకాశాలు అందించవచ్చు.
ఇక తక్కువ ఆదాయదేశాల్లో సంతానోత్పత్తిని తగ్గించడానికి గర్భనిరోధక వెసులుబాటు, విద్య వంటివి సహాయపడుతాయని పరిశోధకులు అంచనా వేశారు. పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (%ూఖీ×%) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనమ్
ముత్రెజా మాట్లాడుతూ.. ఈ పరిశోధన ఇండియాకు తీవ్ర చిక్కులను కలిగి ఉందని, వృద్ధాప్య జనాభా, శ్రామిక శక్తి కొరత వంటి సవాళ్లను ప్రేరేపించవచ్చని హెచ్చరించారు. ఈ సవాళ్లకు భారత్ ఇప్పుడు కొన్ని దశాబ్ధాల దూరంగా ఉన్నప్పటికీ.. ఇప్పటి నుంచే సమగ్రమైన విధానంతో మనం పనిచేయాలని సూచించారు.

## విశాఖలో భారీగా డ్రగ్స్ పట్టివేత

విశాఖపట్నం: విశాఖ సీపోర్టులో 25 వేల కేజీల డ్రగ్స్ పట్టుబడింది. బ్రెజిల్ నుంచి విశాఖ తీరానికి వచ్చిన కంటైనర్‌లో డ్రైఈస్ట్‌తో మిక్స్ చేసి బ్యాగ్‌ల్లో డ్రగ్స్ తరలించారు.ఒక్కో బ్యాగ్‌లో 25 కేజీల చొప్పున డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. ఇంటర్‌పోల్ సమాచారంతో సీబీఐ ఆపరేషన్ చేపట్టింది. విశాఖలోనే ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతోనే డెలివరి అడ్రస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ అడ్రస్ ఆధారంగా సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు.
సంధ్యా ఆక్వా ఎక్స్ పోర్టు లిమిటెడ్ పేరుతో కంటైనర్ బుకింగ్ అయినట్లు తెలుస్తోంది. లాసన్స్ బే కాలనీలో సంధ్యా అక్వా ఎక్స్ పోర్టు కార్యాలయం ఉంది. ఏ1గా సంధ్య ఆక్వా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్‌ను చేర్చగా, నిందితులుగా మరి కొంతమందిని చేర్చే అవకాశం ఉంది.18న ఈ–మెయిల్ ద్వారా సీబీఐకి కీలక సమాచారం వచ్చింది. అంతర్జాతీయ డ్రగ్ రాకెట్ ప్రమేయం ఉన్నట్లు ఇంటర్‌పోల్ గుర్తించింది. సీబీఐకి ఇంటర్ పోల్ సమాచారంతో డ్రగ్ రాకెట్ ముఠా గట్టు రట్టయ్యింది. డ్రగ్ రాకెట్ ముఠాను పట్టుకునేందుకు సీబీఐ దర్యాప్తు చేపట్టింది. సంధ్యా ఆక్వా ఎక్స్ పోర్టు లిమిటెడ్‌కి చెందిన ప్రతినిధుల పేర్లను సైతం సీబీఐ పేర్కొంది.



## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ డా.జి.సృజన




కర్నూలు, మార్చి 21(శ్రీచక్ర):
జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుండి 20 వ తేదీ వరకు పబ్లిక్ ప్రాపర్టీస్ మీద ఉన్న 15115 గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు తదితరాలను తొలగించామని కలెక్టర్ తెలిపారు.. అదే విధంగా ప్రైవేట్ ప్రాపర్టీస్ మీద ఉన్న 5649 గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు తదితరాలను తొలగించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు..జిల్లాలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన 12 మంది వాలంటీర్లను ఉద్యోగం నుంచి తొలగించామని కలెక్టర్ తెలిపారు.. కర్నూలు నియోజక వర్గం నుండి ఒకరు, ఆదోని నియోజకవర్గం నుండి ఒకరు, ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి 8 మంది, పాణ్యం నియోజకవర్గం నుంచి ఇద్దరు, మొత్తం 12 మంది వాలంటీర్లను తొలగించామని కలెక్టర్ వివరించారు. ఓటర్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 ద్వారా 420 కాల్స్ రాగా వాటిని పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే %చీ-ఱ% కింద 594 ఫిర్యాదులు రాగా 461 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. కర్నూలు జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7755, కాల్ సెంటర్ నెంబర్ 08518-220125 ద్వారా 9 కాల్స్ రాగా వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు.

**అందుబాటు లో సి విజిల్' యాప్**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి 'సి విజిల్' యాప్ అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు..ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా అందులో పొందుపరచవచ్చని, ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్నికల అధికారులు దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుంటారని,దీన్ని పౌరులు ఎవరైనా వినియోగించవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సి విజిల్ యాప్ ద్వారా 46 ఫిర్యాదులు రాగా ఇందులో సహేతుకంగా ఉన్న 28 ఫిర్యాదులను పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. 71 శాతం ఫిర్యాదులను సకాలంలో వీటిని పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు..వంద శాతం సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు..

## మన రాజ్యం రావాలి అంటే బాబూ రావాలి

- మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి





కల్లూరు, మార్చి 21(శ్రీచక్ర)
పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ టైపిస్ట్ కాలని మరియు బృందావన్ నగర్, కాలనీలో "బాబు సూపర్ సిక్స్ డోర్ టు డోర్ శంఖారావం" కార్యక్రమంలో భాగంగా కాలనీలలో సమస్యలు తెలుసుకుంటూ ,సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,వైసీపీ ప్రభుత్వంలో వ్యతిరేక విధానాలను అడిగి తెలుసుకుంటున్న పాణ్య%శీ% మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తమ రెడ్డి,వార్డ్ ఇంచార్జి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి,వార్డు అర్బన్ నాయకులు,వ%శీ%గాల జనార్దన్ రెడ్డి,రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ శ్రీ రాములు, నవ్యాంధ్ర జెఏసి అధ్యక్షుడు అయ్యా స్వామి, సాయి, విజయ్ యాదవ్,రమేష్ యాదవ్,టీచర్ జగదీష్, జనసేన పార్టీ మంజునాథ్, యువకులు సుబ్బు, ప్రణీత్ రెడ్డి, మహిళ నాయకురాలు సువర్ణ, టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పైపై రంగులు తప్ప నిజమైన అభివృద్ధి లేదు

**8వ వార్డులో టి.జి భరత్ భరోసా యాత్ర**

**టి.జి భరత్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు**







కర్నూలు, మార్చి 21(శ్రీచక్ర):
కర్నూలు నియోజకవర్గంలో పైపైన రంగులు తప్ప నిజమైన అభివృద్ధి లేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని 8వ వార్డు పెద్ద పడఖానాలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి పెద్దలు, మహిళలు, యువకులను కలిసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ నాయకుల పాలనలో మాటలు కోటలు దాటడం తప్ప జరిగిందేమీ లేదన్నారు. ఒకవైపు వార్డుల్లోని ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు నగరాన్ని స్మార్ట్ సిటీ చేశామని నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని చెబుతున్నప్పటికీ వీధుల్లో సమస్యలు మాత్రం తీరలేదన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసే నాయకుడు ఉంటేనే ప్రజలందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో కర్నూలు ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తమ టి.జి కుటుంబం అధికారంలో లేకపోయినా ప్రజాసేవలోనే ఉందన్నారు. తమకు అధికారం ఇస్తే కర్నూలును ఎంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. తాను ఇంతవరకు ఎమ్మెల్యే అవ్వలేదని.. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే తన పనితీరు ఎలా ఉంటుందో ప్రజలందరికీ తెలుస్తుందన్నారు. 6 గ్యారెంటీలతో కర్నూలు కోసం తాను తీసుకొచ్చిన మేనిఫెస్టో వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ ఆరు గ్యారెంటీలు ఐదేళ్లలో అమలు చేయకపోతే ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో పోటీయే చేయనని టి.జి భరత్ స్పష్టం చేశారు. ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, అశోక్, కస్తూరి వెంకటేశ్వర్లు, నాగార్జున, శేషఫణి,, శేషన్న, హరి, హరి క్రిష్ణాజీ రావు, శ్రీకాంత్, జుబేర్ అహ్మద్, అభిలాష్, శ్రీధర్, శ్రీకాంత్, ఎజాజ్ బాషా, సలాం, మల్లికార్జున, శేషన్న మంజు, లక్ష్మీనారాయణ, మధు,ఓం నాథ్, రవీంద్రుడు, గఫార్, సువర్ణ, నాగార్జున, క్రిష్ణ, ఎల్లయ్య, రేణుక, శ్రీధర్, లక్ష్మీ నారాయణ, ఇర్ఫాన్, మంగమ్మ, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ ను అకస్మికంగా తనిఖీ

**పిలల వెనుకబాటుపె వార్డెన్ కు మదలింపు**





పెద్దకడబూరు, మార్చి 21 (శ్రీచక్ర) :పెద్దకడబూరు గ్రామంలోని బీసీ హాస్టల్ ను జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి వెంకటలక్ష్మమ్మ గురు ారం అకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని వసతులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను తెలుసుకొనేందుకు ఆంగ్లం, తెలుగు భాషలలో డిక్టేషన్ నిర్వహించి, మూల్యాంకనం చేశారు. విద్యార్థులు విద్యలో వెనుకబడిన తీరుపై వార్డెన్ వెంకట సుబ్బయ్యను మందలించారు. విద్యా ప్రమాణాలలో చాలా మంది విద్యార్థులు వెనుకబడి ఉన్నారని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఆరోగ్య రీత్యా విధులు నిర్వహించడం ఇబ్బందిగా ఉన్నట్లయితే సెలవులో వెళ్లాలని సూచించారు. టెన్త్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో జూలై మాసంలో మరోమారు హాస్టల్ విద్యార్థులకు ఓ పరీక్ష నిర్వహిస్తానని, అప్పటిలోగా ఆంగ్లం, తెలుగు భాషలలో చదవడం, రాయడం వచ్చి ఉండాలని, అలాగే మ్యాథ్స్ లో కూడికలు, తీసివేతలు, హెచ్చింపు వంటివి తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. జూలైలో నిర్వహించే పరీక్షలో ప్రతిభ చూపని విద్యార్థులకు హాస్టల్ లో ప్రవేశం ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు దృవీకరణ పత్రాలతో రికార్డులు తారుమారు చేసిన వారిపై కేసు నమోదు

పెద్దకడబూరు, మార్చి 21 (శ్రీచక్ర) :తప్పుడు దృవీకరణ పత్రాలతో రెవిన్యూ రికార్డులను తారుమారు చేసిన ఐదుగురిపై పెద్దకడబూరు ఎస్ఐ మహేష్ కుమార్ గురువారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దకడబూరు మండలం చిన్నతుంబలం గ్రామ పరిధిలో సర్వే నెంబర్లు 435, 436, 437 లలో మొత్తం విస్తీర్ణం 2.52 సెంట్లు భూమి ఎస్.స్వామినాథన్ కి విక్రయపు దస్తావేజు ద్వారా సంక్రమించినది. సదరు భూమికి సంబంధిత పెద్దకడబూరు మండల తహసిల్దార్ పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్స్ స్వామినాథన్ పేరిట ఇదివరలో జారీ చేశారు. అయితే 2021లో స్వామినాథన్ కి తెలియకుండా సింగరాజన్నహళ్లి గ్రామానికి చెందిన లోకేశ్వర్ రెడ్డి, అతని భార్య అంగస్కల్ రూప పేరిట తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించికొని భూ యజమానికి తెలియకుండా వీఆర్వో బీటీ సురేష్ సహకారంతో పెద్దకడబూరు మండల తహసిల్దార్ గతంలో పనిచేసిన కుమారస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్స్ మంజూరు చేసి ఆన్లైన్ అడంగల్ నమోదు చేశారు. సదరు విషయమై స్వామినాథన్ ఫిర్యాదు మేరకు పెద్దకడబూరు ఎస్సై మహేష్ కుమార్ కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నెంబర్ 39/2024 నమోదు చేశామని, విచారణ చేసి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

**పాణ్యం నియోజకవర్గ ఆర్వో/ జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య**

కల్లూరు, మార్చి 21(శ్రీచక్ర):
నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఆర్వో/ జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం కల్లూరు మండలంలోని షరీన్ నగర్ నందుగల %ూూ 14,ూ% 15 పోలింగ్ స్టేషన్ లను పరిశీలించారు. అనంతరం స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా కల్లూరు మండలం షరీన్ నగర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి కల్లూరు ఎంఈఓ ఆఫీస్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలిలో పాణ్యం నియోజకవర్గ ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భాగంగా పీ ఎస్ 14,15 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పాణ్యం నియోజకవర్గం ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఓటర్లు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు, నచ్చినవారికి ఓటు వేసుకోవచ్చని అన్నారు.స్వీప్ "సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ర్యాలీని నిర్వహించుకోవడం జరిగింది అన్నారు. ర్యాలీలో పాల్గొన్న యువత ఓటు హక్కు ప్రాముఖ్యతను గురించి ఓటర్లకు తెలియజేసి వారి ఓటును సద్వినియోగం చేసుకొనేలా ఓటర్ ను చైతన్య పరచాలని జాయింట్ కలెక్టర్ యువ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ ముని వేలు, బూత్ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బంగారమ్మ అవ్వకు దేవర మహోత్సవ పూజలు



పెద్దకడబూరు, మార్చి 21 (శ్రీచక్ర) :
పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ రోజు అమ్మవారికి కుంభాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం దేవర మహోత్సవ ముగింపు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంజినయ్య, నాగరాజు, వెంకటేష్, హనుమంతు, శరణప్ప, బసవరాజు, మానప్ప, కాశిమన్న, శివయ్య, నరశింహులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బాధితునికి న్యాయం చేయాలి

చీరాల మార్చి 21 (శ్రీ చక్ర)నిరంతరం ప్రజా పోరాటాలు చేసిన నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు అన్నారు..
గురువారం బల్లికురవ మండల సీపీఐ సీనియర్ నాయకులు తన్నీరు నరశింహం (పుట్టిగుడ్డివాడు) చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారిని కలసి తనపై వారిగ్రామానికి చెందిన పొలినేని రామయ్య రు 2,00,000/- తీసుకొని మోసం చేసి తనను బెదిరిస్తున్న దుండగుల భారీ నుంచి రక్షించాలని ఆర్డీఓ సత్యన్నారాయణకి సీపీఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు..
ఈ సందర్భంగా బత్తుల శామ్యూల్, మేడ వెంకట్రావులు మాట్లాడుతూ మార్టూరు మండలం కొణెదన గ్రామానికి చెందిన వల్లెపు నరశింహం పుట్టుకతో అంధుడు. ఆయన ఎన్నో ప్రజా పోరాటలు నడిపి, సీపీఐ నాయకుడుగా పేదప్రజలకు ఎన్నోచేసారని అన్నారు..
అటువంటి సీపీఐ నాయకుడు వయస్సు మీద



పడడంతో తనకున్న భూమిని అమ్మి రెండు లక్షల రూపాయలు పోలినేని రామయ్య కు ఇస్తే వారు ఆయనను మోసం చేసారని అన్నారు..
ముసలి వయస్సులో ఉన్న వ్యక్తిపై నీకు దిక్కున్న చోట చెప్పుకోమంటూ రూపాయి ఇచ్చేది లేదంటూ అధికార పార్టీ అండదండలతో ఉన్న మోసగాళ్లను చట్టప్రకారం శిక్షించి బాధితునికి న్యాయం చేయాలని కోరారు .
ఈ కార్యక్రమంలో అట్లూరి శ్రీను,శీలం వెంకటేశ్వర్లు, రామేశ్వరం కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## కవిత్వం సమాజానికి దిక్సూచి కావాలి

ప్రపంచ కవితా దినోత్సవం లో వక్తలు



ఒంగోలు మార్చి21 ( శ్రీ చక్ర)
ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్లో గురువారం సాయంత్రం కళామిత్రమండలి జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు మాట్లాడుతూ కవికి వర్తమానాన్నే కాకుండా గతాన్ని ఆగతాన్ని కూడా దర్శించే నేర్పు ఉండాలన్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు, భాషా విభూషణ డా.నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ కవి సమాజానికి దిక్సూచి లాంటి వాడని,కవియైన వాడికి దర్శనం,ప్రకటనం, సృజనాత్మకశక్తితోపాటు ఆలోచన, విశ్వాసం ఉండాలని, భావోద్రేకమే కవిత్వానికి ప్రాణమని పేర్కొన్నారు .ప్రముఖ సాహితీవేత్త ,సంగీత విద్వాంసులు,కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రసంగిస్తూ మనిషిని సంస్కరించి,చైతన్యపరచి ముందుకు నడిపించేదే కవిత్వం లక్షణంగా ఉంటుందని ఉద్ఘాటించారు.నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ కవిత్వం గురించి వివరిస్తూ ఆలోచనాత్మకంగా అంతరాంతర జ్యోతి స్పీమలను బహిర్గతం చేసే విధంగా ఉండాలని తెలియజేశారు.

## భగత్ సింగ్ భావజాలం స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం



చీరాల మార్చి 21 (శ్రీ చక్ర)నేటి ఎన్నికల వేళ ప్రజాస్వామ్యం, ఎన్నికలు,ఓటరు చైతన్యం అవసరం ఊరూరా జన విజ్ఞానం , అభ్యుదయ భావాల వేదిక చీరాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం.రానున్న 2024 లో ఎన్నికల ముఖ చిత్రంలో ప్రజాస్వామ్యం సెక్యులరిజం, సోషలిస్టు భావన ప్రజల్లో పెరగాలని అభ్యుదయ భావాల వేదిక,ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు.బాపట్ల జిల్లా చీరాలలోని బండారు కాలనీలో భగత్ సింగ్ సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం ముందుగా భగత్ సింగ్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి కారెంపూడి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... భగత్ సింగ్ అభ్యుదయ భావజాలం స్ఫూర్తి నేటి సమాజానికి మార్గదర్శకం అని అన్నారు.మతమౌఢ్యం పట్ల వ్యతిరేకత లౌకిక తత్వం సామ్రాజ్యవాద వ్యతిరేకత ప్రజాస్వామ్య దృక్పథం సమ సమాజ భావన నేటి యువత కలిగి ఉండాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు.ఆనాటి భగత్ సింగ్ విప్లవ కాలంలో మహాత్మా గాంధీజీ, నెహ్రూ,సుభాష్ చంద్రబోస్,తిలక్ వంటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు వృధాపోరాదన్నారు.ఈ కార్యక్రమంలో పడవల హరి,పి నాగ మనోహర లోహియా, రామనాథం,శ్రీనివాసరావు,చిన్నం సుబ్బారావు,భూదాటి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## 33 వ రోజు 41 వార్డులో ప్రచారం



ప్రొద్దుటూరు, మార్చి 21, (శ్రీచక్ర): రానున్న ఎన్నికలలో వైసీపీ ని తిరిగి గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, యువనేత రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి కోరారు. గురువారం 33వ రోజు వారితో పాటు ఎమ్మెల్యే సతీమణి రాచమల్లు రమాదేవి 41 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి 41 వ వార్డు కౌన్సిలర్ గంజికుంట రామసుబ్బమ్మ, ఇంచార్జి గంజి ఆంజనేయులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో భాగంగా
41 వార్డులో వైసీపీ నాయకులు సానపురెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో యువకులు వైఎస్ఆర్ సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, యువనేత రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. తిరిగి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని, ఎంపీగా అవినాష్ రెడ్డిని, సీఎం గా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు పాతకోట బలరామిరెడ్డి, రాయపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడిదే ప్రొద్దుటూరులో గెలుపు



ప్రొద్దుటూరు, మార్చి 21, (శ్రీ చక్ర): ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల అవస రాలు తీర్చే నాయకుడిదే ప్రొద్దుటూరు లో గెలుపని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. గురువారం మునిసిపాలిటీ పరిధిలోని 9వవార్డు నందు మైనార్టీ నాయకుడు గఫార్ ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం తెదేపా మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి గారి సమక్షంలో వైకాపాలో వార్డు ఇన్చార్జ్ గా పనిచేసిన రఫీక్ వారి కుటుంభసభ్యులతోపాటు 200మంది కార్యకర్తలు తెలుగుదేశంపార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు వేసిన అభ్యర్థి వరదరాజులరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన నాయకుడు రఫీక్ మాట్లాడుతూ వైసిపిపార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని అయినా తగిన గౌరవం అక్కడ లేదని స్థానిక నాయకత్వం బాగాలేకే తెలుగుదేశంపార్టీలో చేరానని గతంలో వరదరాజులరెడ్డి పాలన చూసామని ప్రొద్దుటూరులో అభివృద్ధి జరగాలన్న శాంతిభద్రతలు ఉండాలన్న వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా ఉండాలని వార్డులో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా పెద్దాయనను గెలిపించుకుంటామని చెప్పారు.
వార్డు నందు తెదేపా చేరిన ప్రధాన నాయకులు షఫీ బాబా పండు జాకిర్ హెష్యాన్ షరీఫ్ సుభహాన్ మస్తాన్ షఫీ సతీష్ ఉసేనయ్యా సాదిక్ నూర్ బాషా తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోటా మహేశ్వరరెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాషా, జనసేన నాయకులు సుంకర మురళి పాల్గొన్నారు.

## మళ్లీ ఈ ప్రభుత్వం వస్తే బానిస బతుకులే

కర్నూల్ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

వైసీపీ నుంచి టీడీపీలో చేరిన యువకులు



కర్నూలు, మార్చి 21(శ్రీచక్ర):
గత గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైందని కర్నూల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ విమర్శించారు. గురువారం రాత్రి కర్నూలు నగరంలోని ఐదో వార్డు చిత్తారి వీధిలో పలువురు యువకులు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటేయాలన్నారు. మరోసారి వైఎస్సార్సీపీ ప్రభుత్వం వస్తే ప్రజలు బానిసలుగా బతకాల్సిందేనన్నారు. ఈ ప్రభుత్వంలో మాటలు చెప్పడం తప్పా.. పనులు చేసేందేమి లేదని ఎద్దేవా చేశారు. సిద్ధం పోస్టర్ల వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టారని మండిపడ్డారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడిని గెలిపించుకోవాలన్నారు. ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. నిస్వార్థంగా ప్రజా సేవ చేసే తమను దూరం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. పార్టీలో చేరిన వారిలో పెద్ద కుమార్, విజయ్, రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జీలు బాలు, రమేష్, జనసేన పార్టీ రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, తదితర ముఖ్య నాయకులు, బూత్ ఇంఛార్జులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా నిలవడడమే వైసిపి లక్ష్యం

- మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 21, (శ్రీచక్ర):
ప్రజలకు అండగా నిలవడడమే వైసీపీ లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక మున్సిపల్ పరిధిలోని 41వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 41వ వార్డు ప్రజల ఆదరణ అనూహ్యమన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడంతో స్వచ్ఛందంగా ప్రజలు మద్దతు తెలుపుతున్నారని వివరించారు. 41వ వార్డులో కోటి రూపాయల అభివృద్ధి, 28 కోట్ల సంక్షేమం, 420 మందికి ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. గతంలో 5 సార్లు ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా వుండి అభివృద్ధి చేయని వ్యక్తి ప్రస్తుతం వయో భారంతో అభివృద్ధి చేయగలరా అని ప్రశ్నించారు.

## సంతనూతలపాడు బస్టాండ్ అంతా మోటార్ వెహికల్స్



ఒంగోలు సిటీ మార్చి 21 (శ్రీ చక్ర) సంతనూతలపాడు లోని బస్టాండ్ మొత్తం మోటార్ వెహికల్స్ నిండి ఉన్నవి. ఇక్కడ ప్రతిరోజు ,వాహనాలు నిలిపివేయడం వలన, ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. వెంటనే ఆర్టీసీ అధికారులు కలుగజేసుకొని బస్టాండ్ చుట్టూ ఉన్న వాహనాలను రాకుండా నిలిపివేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



చీరాల మార్చి 21 (శ్రీ చక్ర) ఎన్ ఆర్ అండ్ పి ఎమ్ హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం చేబ్రోలు బాబాజీరావు పెండ్లి రోజు సందర్భంగా పాపరాజు తోట లోని రామస్తభంనకు పేదలకు అన్నదానం చేయుటకు వాకర్స్ అసోసియేషన్ తరుపున ఒక బస్తా బియ్యం,నిత్యావసర సరుకులను వారికి హైస్కూలు గ్రౌండ్ నందు అందజేశారు.ఈకార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, పూర్ణచంద్రరావు, తులాబందు సురేష్, మేడూరి శేషసాయి,చింతా రమేష్, శివాంజనే యప్రసాద్,కుమారస్వామి,రామదాసు,రమేష్ వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యం.

**– మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు లక్ష రూపాయలు**
**–ఏపిసిసి సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు.**

యర్రగొండపాలెం మార్చి 21(శ్రీచక్ర ): ప్రకాశం జిల్లా పుల్లలచెరువు:బిజెపి దత్త పుత్రులు బాబు,జగన్,పవన్ ల రాజకీయ పనితీరు నచ్చక జాతీయ కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజల మనసు మళ్ళిందని ఏపిసిసి సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు పుల్లలచెర్వు మండలంలోని మర్రివేముల మరియు ఎర్రబాలెం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు లక్ష రూపాయలు,ఇందిరమ్మ అభయం పథకం కింద ప్రతి నిరుపేద కుటుంభంలో మహిళకు 5,000 రూపాయలు,మహిళలకు గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తామన్నారు.రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు.ఇల్లు నిర్మించుకునే వారికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలు ఇస్తూ,ప్రతి రైతుకు 3 లక్షల రూపాయలు రుణమాఫీ ఇస్తామని తెలిపారు.వృద్ధులకు,వికలాంగులకు,వితంతులకు 5,000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు.మహిళా సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశమంతట కాంగ్రెస్ గాలి విస్తోందన్నారు.మహిళలకు పెద్ద ఎత్తున వరాలు గుప్పించారని ప్రతి కుటుంబం లో మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం ఉద్యోగాల్లో కూడ 50% శాతం రిజర్వేషన్ మహిళలకు ప్రకటించారని అన్నారు.ప్రతి జిల్లాలో "సావిత్రి భాయి పూలె" హాస్టల్ సౌకర్యం దేశవ్యాప్త%శీ%గా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం అంగన్వాడీ,ఆశవర్కర్ల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకంగా జీతాలు పెంచి వారికి ఉపయోగపడే విధంగా సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ పథకాలాన్ని ప్రజల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.న్యాయ పథకం ద్వారా నెలకు 6,000 రూపాయలు ప్రకటించడం జరిగింది



సంవత్సరానికి రూ 72,000 వేల రూపాయల చొప్పున అందివ్వనున్నామని రాష్ట్రము లో అధికారంలోకి రాకపోయినా కూడ కేంద్రం లో అధికారంలోకి వస్తే ఈ పథకం వర్తిస్తుందన్నారు.ప్రత్యేక హెూదా మీద తొలి సంతకం చేస్తారని హామీనిచ్చారని అన్నారు.ఈ పథకాలాన్ని ప్రజల దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజల్ని చైతన్య పరుస్తామని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి శాయ శక్తుల కృషి చేస్తామని వారు వెల్లడించారు.

## ఆకుపాటి పిలుపుమేరకు రక్తదానం చేసిన మల్లేష్.



పామూరు మార్చి 21 శ్రీ చక్ర.పామూరు పట్టణంలోని ప్రజా వైద్యశాల నందు గర్భిణీ మహిళలకు రక్తం కావాలని ఆకుపాటి వెంకటేష్ తెలుపగా స్థానిక పట్టణ వాసి అయినటువంటి మందపల్లి మల్లేష్ వెంకటేష్ పిలుపు మేరకు ముందుకు వచ్చి రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ల్యాబ్ మోహన్ రావు, బండి రమేష్, కటకం భాను ,షేక్ అఫ్రీద్ ,దీప్ సింగ్, రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కవి జాలాది మోహన్ కు సన్మానం



చీరాల మార్చి 21 (శ్రీ చక్ర)
ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఒంగోలు,సమగ్ర శిక్ష అభియాన్ సమావేశ మందిరంలో కవితాగోష్టి జరిగింది.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా స్వీప్ విభాగం అధికారి విఎస్ జ్యోతి ఒంగోలు మండల విద్యాధికారి తిరుపతి కిషోర్ బాబు,డైరెక్టర్ నూకతోటి రవికుమార్ ఈ కవితగోష్టికి నాయకత్వం వాహించారు.అనంతరం జాలాది మోహన్ మాట్లాడుతూ...ప్రజా స్వామ్యంలో ఎన్నికల గొప్పతనం ఓటు యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేసారు.అనంతరం కవులు ఓటు యొక్క ప్రాధాన్యత గురించి కవితా గానం చేసారు.అనంతరం కవి జాలాది మోహన్ కు మరియు ఇతర కవులకు నిర్వాహ కులు సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో కవులు ఎజ్రా శాస్త్రి, దర్నాసి చిరంజీవి,మొగిలి దేవప్రసాద్,రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గయాజ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వైసీపీలోకి భారీ చేరికలు

గయాజ్ ను అభినందించిన వైసీపీ నాయకులు.



పామూరు మార్చి 21 శ్రీ చక్రవైసిపి యువ నాయకులు షేక్ గయాజ్ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మైనారిటీ యువకులు, ముస్లిం మైనారిటీ కుటుంబాలు కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో వైసిపి తీర్థం స్వీకరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో జరుగుతుందని, ఇదే సంక్షేమ%శీ% అభివృద్ధి కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని వారు సూచించారు. వైసీపీలోకి భారీగా యువకులను చేర్పించిన షేక్ గయాజ్ ను దద్దాల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, వైసిపి యువ నాయకులు షేక్ గయాజ్, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, పువ్వాడి రాంబాబు, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారానికి వాహనాల అనుమతులు తప్పనిసరి - ఆర్. ఓ

యర్రగొండపాలెం మార్చి 21(శ్రీచక్ర )ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రచారానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎర్రగొం డపాలెం నియోజకవర్గ రిటనింగ్ అధికారిని డా. పి. శ్రీలేఖ అన్నారు. గురువారం ఎర్రగొండపాలెంలోని ఆర్. ఓ కార్యాలయంలో అన్ని రాజకీ య పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ



కార్యక్రమంలో నోడల్ అధికారులు ఉన్నారు.

# పుల్లలచెరువు మండలం లో మరియు వై పాలెం పంచాయతీ లో వైసీపీకి షాక్ లు

యర్రగొండపాలెం మార్చి 21(శ్రీచక్ర ):
పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ శనగ బాల వెంకట రెడ్డి, మద్దుల వెంకట రామిరెడ్డి, ఆవుల వెంకట రామిరెడ్డి, రేగులగడ్డ నాగయ్య, ఆవుల రామయ్య (వెంకటేశ్వర్లు) యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు,వారిని ఎరిక్షన్ బాబు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ఒంటెద్దు పోకడల విధానాలు నచ్చక, తమ గ్రామ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని అందుకే తాము టిడిపిలో చేరామని తెలిపారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.
యర్రగొండపాలెం పట్టణ మేజర్ పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ మరియు 20 ముస్లిం మైనార్టీ కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు.వారిని ఎరిక్షన్ బాబు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.





కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు



పట్టివేతయర్రగొండపాలెం మార్చి 21(శ్రీచక్ర ):ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం సొమెపల్లె గ్రామ సమీపంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను ఇరిగేషన్ శాఖ జే. ఈ లక్ష్మీనారాయణ పట్టుకున్నారు. గురువారం స్థానికుల పిర్యాదు మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక జేసిబి, 5 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా చెరువు మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోషకాహార వినియోగంతో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు,సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ.





పామూరు మార్చి 21 శ్రీ చక్ర
కనిగిరి ఐసిడిఎస్ పరిధిలోని పామూరు సెక్టార్లో గల వెంకటాపురం అంగన్వాడి కేంద్రం నందు , బొట్లగూడూరు నార్త్ అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించి, మినుముల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీలు మినుములు, సజ్జలు, జొన్నలు, పచ్చిశనగలు లాంటి తృణ ధాన్యాలను ఏర్పాటుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.
సార్ రెండు ఫోటోలు పంపగలరు ధన్యవాదములు

## యర్రగొండపాలెం నియోజవర్గంలో వైసీపీలో ఊపందుకున్న చేరికలు ...





యర్రగొండపాలెం మార్చి 21(శ్రీచక్ర ):
యర్రగొండపాలెం,పుల్లలచేరువు పంచాయితీ, కోమరోలు,మురికిమల్ల తండాల నుండి టీడీపీ నుంచి వైసీపీలో చేరిన 12 కుటుంబాలు,
యర్రగొండపాలెం నుండి బత్తిని సాయి మనోజ్ కుమార్,బత్తిని రామయ్య,పుల్లలచేరువు మండలం కోమరోలు గ్రామం నుండి కొనకంచి నాగేశ్వరరావు, మురికిమల్ల తాండా నుండి పులిచర్ల మాచర్ల గురవయ్య, మండ్లే పెద్ద అంజయ్య,చిన్న అంజయ్య,పొలయ్య,పోతురాజు, గురుమూర్తి,శ్రీరామ్,జల్ల ఈదయ్య లు వైసీపీ పార్టీలో చేరారు,మరియు యర్రగొండపాలెం జెడ్పిటిసి చేదూరి
విజయభాస్కర్ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన టీడీపీ మాజీ వార్డు మెంబర్ సన్నెపొగు నాగరాజు మరియు 5 కుటుంబాలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్.

## వాలంటీర్లు సమన్వయం పాటించండి

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



ఆత్మకూరు. మార్చి 21. ( శ్రీ చక్ర.)
రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ఏర్పాటు చేసిన వాలంటీర్లు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంలో సమన్వయం పాటించాలని, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల పంపిణీలో ఎటువంటి లోపం లేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డితో మాట్లాడినారు.విజయభవయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తెలిపిన సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చే కారణంతో పలువురు వాలంటీర్లు మా వెంట రావడం జరిగిందని, అంతే తప్పా పార్టీ ప్రచారాలకు వారిని వినియోగించలేదని అన్నారు. వాలంటీర్లపై చర్యలు తీసుకుంటున్నారని సమాచారం తెలిసి పలువురు వాలంటీర్లు రాజీనామాలకు సిద్దమయ్యారని, కానీ వారందరికి ఒక్కటే చెబుతున్నామని, ప్రభుత్వం అందచేసే సామాజిక పించన్లు, ఇతర కార్యక్రమాలకు వారి సహకారం అవసరం కావడంతో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసు కుంటా మని, మీ విధులను మీరు నిర్వహించుకోవాలని సూచిస్తున్నామని అన్నారు.జగనన్న అందచేసిన సంక్షేమపథకాల నగదు తప్పకుండా ఆయా లబ్దిదారుల ఖాతాలకు జమ అవుతుందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొంత ఆలస్యం జరగవచ్చునని, ప్రతి ఒక్కరికి తప్పకుండా సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదు వారి ఖాతాల్లో జమ అవుతుందని అన్నారు.

## టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలిసిన ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన నాయకులు





కోట మార్చి 21 (శ్రీ చక్ర): నెల్లూరు రూరల్ టీడీపీ అభ్యర్థి పోటీలో ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని పెళ్లూరు సుమన్ ప్రజాప్రతి కలిశారు.ఈ సందర్భంగా కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యక్షులు పెళ్లూరు సుమన్ ప్రజాపతి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే గా ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మొదటి నుండి కూడా కుమ్మరులు ఏ సమస్యపై కలిసినా సానుకూలంగా స్పందించేవారని,కుమ్మర్లకు అండగా నిలిచేవారని చెప్పుకొచ్చారు.అందులో భాగంగా కుమ్మర్ల రాజకీయంగా ఎదగాలని 2014 లో 22 వ డివిజన్ లో కార్పొరేటర్ గా అవకాశం ఇచ్చారని,అలాగే కుమ్మర పేద విద్యార్థులకు చదుకోవటానికి ఆర్థిక సహాయం చేశారని, నెల్లూరులోని కొత్తూరులో నిర్మించిన కమ్యూనిటీ హాలుకు కూడా ఆర్థిక సహాయాన్ని అందించారని, ముందు ముందు కూడా కుమ్మర్లకు అండగా నిలబడతారనే నమ్మకంతో నేడు ఆయన్ను కలిసి మద్దతు ఇస్తున్నామని,వివరిస్తూ రాబోయే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు,పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి రూరల్ నియోజకవర్గంలో ఉన్న సుమారు 6 వేల ఓట్లు కూడా తెలుగుదేశం కు వేయాలని కుమ్మర్లను సుమన్ ప్రజాపతి కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు పణేష్ కుమార్ ప్రజాపతి, జిల్లా ఉపాధ్యక్షులు గద్దమడుగు రమేష్, ధనుంజయ,జిల్లా గౌరవ సలహాదారులు గుడ్లూరు వేణు,శ్రీహరి,యడవల్లి వెంకటేశ్వర్లు,మాల్యాద్రి, సుబ్బయ్య,విష్ణు మిగిలిన కుమ్మర యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఏ.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో వైఎస్ఆర్సిపి సమావేశాన్ని ఏర్పాటు

కోట మార్చి 21 (శ్రీ చక్ర): కోట మండలంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం మూడు న్నర గం టలకు వైఎస్ఆర్సిపి సమా వేశా న్ని నిర్వహించడం జరు గు తుందని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి గూడూరు వైసీపీ అభ్యర్థి మేరిగా మురళీధర్ హాజరు కానున్నారు.ఈ కార్యక్రమానికి మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు,నల్లపరెడ్డి అభిమానులు పాల్గొనాలని తెలియజేశారు.

## ఆర్యవైశ్య నాయకులతో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



### అభివృద్ధికి సహకారం అందించండి.

ఆత్మకూరు . మార్చి 21. (శ్రీ చక్ర.)
రానున్న ప్రభుత్వంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను సిద్దం చేసుకుని ఉన్నామని, ఆ అభివృద్ధి చేయాలంటే అధికారం తప్పనిసరిగా ఉండాలని, దానికి మీరందరూ తప్పక సహకరించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.
గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ తో కలసి పట్టణంలోని ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మూడు జాతీయ రహదారులు, రెండు పోర్టులు ఆత్మకూరు నియోజకవర్గానికి అనుసంధానం కావడంతో రానున్న రోజుల్లో అభివృద్ధి మరింత వేగవంతమవతుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరి మన ప్రాంతాన్ని అభివృది చేసుకునేందుకు సహకరించాలన్నారు.
గతంలో కూడా ఈ విషయాన్ని మీతో చర్చించడం జరిగిందని, ఆత్మకూరు మున్సిపాలిటిని ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అభివృద్ధి చేసేందుకు గతంలోనే ఒక సర్వే టీం సహకారంతో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే మౌళిక వసతుల గురించి పరిశీలించడం జరిగిందని, వారు తెలిపిన ప్రతిపాదనల మేరకు అభివృద్ధి చేస్తామని అన్నారు.

అదే విధంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని అన్ని రకాల మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ సహకారానికి తోడు ప్రైవేట్ భాగస్వామ్యంతో వీటన్నింటిని పూర్తి చేస్తామని అన్నారు. వీటన్నింటిని పూర్తిచేసేందుకు మీ వంతు కూడా ప్రోత్సాహం అందించాలని, ప్రతి మూడు నెలలకోసారి మనమంతా సమావేశమవ్వాలని అన్నారు.ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా పలు అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామని, ఇందుకోసం ఇప్పటి వరకు ప్రతి పంచాయతీ, వార్డు వారిగా మెనిఫెస్టో సిద్దం చేసుకుని ఉన్నామని, రాబోయే ఐదేళ్లలో ఆ ప్రాంతాలకు ఏం చేయబోతున్నామో ప్రజలకు వివరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, సంక్షేమాన్ని అందించారని, ఆ సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. అనంతరం వైఎస్సార్సీపీలో చేరిన పలువురిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఆయన వెంట నాయకులు ఉన్నారు.

# ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలఅభివృద్ధి మేకపాటి కుటుంబంతోనే.



- మెట్ట ప్రాంత అభ్యున్నతి మా బాధ్యత.
- మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి - రాజమోహన్ రెడ్డి
- సింగనపల్లి గ్రామస్తులతో రచ్చబండ సమావేశం
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి. రాజమోహన్ రెడ్డి వెల్లడి.

ఆత్మకూరు.మార్చి 21. (శ్రీ చక్రం.)
ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంత నియోజకవర్గాల అభ్యున్నతి మా బాధ్యత అని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో రానున్న రోజుల్లో సోమశిల హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామంలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అందుతున్న సంక్షేమ పథకాల గురించి, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమాన్ని, గ్రామాలలో అభివృద్ధిని కళ్లారా చూపారని అన్నారు. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను ఆయన మరణానంతరం ప్రతిపక్ష పార్టీలు నిర్వీర్యం చేస్తే వాటిన్నంటిని ప్రజల కోసం మళ్లీ అందుబాటులోకి తెచ్చి మరింతగా ప్రజలకు సేవలందించారని అన్నారు.ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల రైతాంగం కోసం వెలిగొండ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పూర్తి చేశారని,
ఈ ప్రాజెక్టు ద్వారా మూడు జిల్లాల్లో సుమారు ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందుతుందని అన్నారు. అదే విధంగా ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట నియోజకవర్గాల రైతాంగం కోసం హైలెవల్ కెనాల్ పనులను కూడా పూర్తి చేయనున్నట్లు వివరించారు.ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా తన కుమారుడు మేకపాటి విక్రమ్ రెడ్డి చేస్తున్న పనుల గురించి మాజీ ఎంపీ ప్రజలను అడిగి తెలుసుకుని, రానున్న ఎన్నికల్లో మళ్లీ విక్రమ్ రెడ్డిని ఆశీర్వదిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో ఉన్న సాన్నిహిత్యంతో అవసరమైన నిధులన్ని మంజూరు చేయించి అభివృద్ధి చేస్తారని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్న వీ విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలకు ప్రజలు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## బిజెపి కూటమిని తరిమికొట్టాలి...

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజా పంథా) పిలుపు





వేలేరుపాడు,మార్చి21(శ్రీచక్ర):
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోలవరం నియోజగవర్గం నుండి పోటీ చేస్తున్న న్యూడెమోక్రసీ అభ్యర్థికి ప్రజాపంథా మద్దతు ఉంటుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ సహాయ కార్యదర్శి పోటు రంగారావు అన్నారు.గురువారం వేలేరుపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోటు రంగారావు,ఆలిండియా నాయకులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడారు.రానున్న పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికలు కీలకమైనవి అని ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును మలుపు తిప్పుతాయని అన్నారు.మతవాద పాసిస్ట్ బిజెపి పార్టీని దానికి ప్రత్యక్ష పరోక్ష భాగస్వాములైన పార్టీలను ఓడించాలని పోటు రంగారావు,కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు.భారతదేశం విభిన్న జాతులు,మతాలు కలసిన పరమత సహనం తరతరాల జీవన విధానం దానిని బిజెపి మతోన్మాద స్థాపనకు పూనుకున్నారని విమర్శించారు.ప్రాంతీయ పార్టీలను,ప్రతిపక్షాలను ధ్వంసం చేస్తున్న బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,రాష్ట్ర నాయకుల షేక్ గౌస్,కెచ్చల కల్పన,జిల్లా నాయకులు సిరికొండ రామారావు,బాసిన సత్యనారాయణ,ముత్యాలరావు,డివిజన్ నాయకులు కే వీరస్వామి,కే ముత్యాలరావు,సోయం చందర్రావు,కే కన్నయ్య మల్లేష్,ఎంపీటీసీ కే రత్తమ్మ, సర్పంచ్ సోడే విజయ,పిఓడబ్ల్యు నాయకురాలు ఎస్కే.మున్ని తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం



కుక్కునూరు మార్చి 21 (శ్రీ చక్ర): కుక్కునూరు మండలంలో గురువారం వైసీపీ మండల కన్వీనర్ నరసింహారాజు ఇంటి వద్ద ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొన్నారు. ఇటీవల మండల కన్వీనర్ కుమారుని వివాహం జరిగింది. ఈరోజు దానికి సంబంధించి 16 రోజుల పండుగ జరిపారని దానికి ముఖ్యఅతిథిగా వచ్చానని బాలరాజు తెలిపారు. అనంతరం కుక్కునూరు మండలంలో ఉన్నటువంటి పంచాయతీ నాయకులం దరితో కలిసి పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బాలరాజుతోపాటు రావి. వినోద్, తాండ్ర రాజేష్, వెంకన్న బాబు, వేల్పుల. రవి, చంటి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రంతో సంపూర్ణ ఆరోగ్యం




కోట మార్చి 21 శ్రీ చక్ర : గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ ప్రగతి విద్యా సంస్థల కో ఆర్డినేటర్ వెంకయ్య అన్నారు.ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని శ్రీ ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ లో భాగంగా చంద్రశేఖరపురం నందు స్పెషల్ క్యాంపు ను నిర్వహించడం జరిగింది.ఈ మేరకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలిగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు.అదేవిధంగా దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పరిసరాల పరిశుభ్రత డ్రైనేజీలో దోమలు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.డెంగ్యూ మలేరియా తదితరు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం

అందుకే మోకాళ్లతో నడిచి వెళ్లాను నటి జాన్వీకపూర్ వెల్లడి



శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్ కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

# రెండు చిత్రాలను లైన్‌లో పెట్టిన సూర్య




ఈ యేడాది హీరో సూర్య నటించే రెండు చిత్రాలు ప్రేక్షకుల ముందుకురానున్నాయి. వీటిలో ఒకటి 'కంగువ'. చిరుత్తై శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం చివరి దశ నిర్మాణ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈమూవీని జూన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ తర్వాత సుధా కొంగర దర్శకత్వంలో సూర్య నటించే 43వ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'పురనానూరు' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు.సూర్య - సుధ కొంగర కాంబినేషన్‌లో వచ్చిన 'సూరరైపోట్రు' ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాజెక్టు మాత్రం కాస్త ఆలస్యంకానుందని హీరో సూర్య అధికారికంగా వెల్లడించారు. అయినప్పటికీ ఈ యేడాది ఆఖరునాటికి ఈ సినిమా థియేటర్లలోకి వస్తుందని కోలీవుడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ నిర్మాణ పనులు జరుపుకుంటోంది. అలాగే, హిందీలో కూడా సూర్య నటించే 'కర్ణ' ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలన్న ఆలోచనలో సూర్య ఉన్నారు. కాగా.. 'కంగువ' మూవీ టీజర్‌ను మంగళవారం విడుదల చేసిన విషయం తెలిసిందే.

# లంబసింగి దివి అందాల ఆరతబోత

తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ ఇంట్లోకి వెళ్లిన తరువాత నటి దివికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. మెగాస్టార్ చిరంజీవి దివికి ప్రసంశలు ఇవ్వటమే కాకుండా, బిగ్ బాస్ షో ÷నైల్ కి ప్రత్యేక అతిథిగా హాజరయి దివికి తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. తాను అన్నమాటకి తిరుగులేదని అందుకు తన సినిమా 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఈమధ్యనే విడుదలైన 'లంబసింగి' అనే సినిమాలో కథానాయిక పాత్ర పోషించింది. ఈ సినిమా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా. ఇందులో దివి ఆ వూర్లో ప్రజలందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సహాయం చేస్తూ, ప్రజల తరపున ప్రశ్నిస్తూ తన తండ్రితో అదే వూర్లో జీవనం సాగించే పాత్ర. అదే వూరికి కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగంలో జాయిన్ అయిన ఒక అబ్బాయి దివిని చూసిన మొదటి క్షణంలోనే ప్రేమించేస్తాడు, ఆమెనే పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె సాధారణ యువతి, ఆమె ఆ వూర్లో ప్రజలకి తన వంతు సాయం చేస్తూ, ముఖ్యంగా వైద్యంలో అక్కడ ఆసుపత్రిలో సేవలు చేస్తూ ఉంటుంది అనుకుంటాడు. ఆ కానిస్టేబుల్ పనిచేస్తున్న ఆ వూరు పోలీసు స్టేషన్ పై ఒకరోజు నక్సలైట్స్ వచ్చి దాడిచేసి స్టేషన్ లో వున్న తుపాకులను పట్టుకొని పారిపోతారు. అప్పుడు డ్యూటీలో లో ఆ కుర్ర కానిస్టేబుల్ వాళ్లలో దివి ఉండటం చూసి షాకవుతాడు. సాధారణంగా, మామూలుగా కనిపించే యువతీ ఒక నక్సలైట్ అని తెలుసుకొని, అతను ఏమి చేసాడు, చివరికి ఏమైంది అనేది ఆ సినిమా కథాంశం. దివి పాత్రలో రెండు వైవిధ్యమైన కోణాలున్నాయి. ఈ సినిమాలో ఆమె మేకప్ ఏమీ లేకుండా నటించడమే కాకుండా, తన నటనతో అందరినీ మెప్పించింది, ప్రశంశలు కూడా పొందింది. ముఖ్యంగా నక్సలైట్ గా దివి చేసిన పాత్ర అందరినీ మెప్పిస్తుంది.కథానాయిక గా ఎదిగిన దివికి ఈ 'లంబసింగి' సినిమాతో ఇంకా మంచి పాత్రలు వస్తాయని అనుకుంటున్నారు. ఆమె తన సాంఘీక మాధ్యమంలో పెట్టిన తన ఫోటోలు. సాగర తీరంలో తన అందాలను ప్రదర్శిస్తూ వున్న ఫోటోలను ఆమె పోస్ట్ చేసింది. ఆ ఫోటోలకి నెటిజన్స్ కామెంట్స్ కూడా బాగా ఇస్తున్నారు. ఒక నెటిజెన్ అయితే 'దివి లో పుట్టల్సింది దారి తప్పి భువి లో పుట్టినవే నువ్వు' అని ఒక కామెంట్ పెట్టారు. దివి చీరలో తన అందాలను సముద్ర తీరంలో ప్రదర్శించిన ఫోటోలను అభిమానుల కోసం పెట్టారు, అవి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



# అల్లు అర్జున్‌కు 25 మిలియన్ల ఫ్యాన్స్ ఫాలోయింగ్



...ర్ హీరో అల్లు అర్జున్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ ...ాలుగా లేదు. 'పుష్ప' ...తో అంతర్జాతీయ స్థాయిలో ...ులను సొంతం ...న్నారు. సోషల్ ...ాలోనూ ఈ ఐకాన్ ... కోట్ల మంది ఫాలో ...న్నారు. తాజాగా ఇందులో ...సరికొత్త రికార్డును సొంతం ...కున్నారు. తన ఇన్‌స్టాలో ...ోవర్స్ ఏకంగా 25 ...యన్లకు చేరుకున్నారు. ఇంతమంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న తొలి దక్షిణాది నటుడు అల్లు అర్జున్ కావడం విశేషం. ఆ తర్వాత స్థానంలో విజయ్ దేవరకొండ (21.3 మిలియన్లు), మూడో స్థానంలో రామ్ చరణ్ (20.8) ఉన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ బన్నీ పోస్ట్ పెట్టారు. 'ఎప్పటికీ కృతజ్ఞతలు'అని రాసుకొచ్చారు. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తున్నారు. ఘన విజయాన్ని అందుకుని అవార్డులను సొంతం చేసుకున్న 'పుష్ప'కు సీక్వెల్‌గా 'పుష్ప 2'కు తెరకెక్కుతోంది. రష్మిక కథానాయిక. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. దీని షూటింగ్ యాగంటిలో జరుగుతోంది. అక్కడ హీరోహీరోయిన్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'మొదటి భాగంతో పోలిస్తే ఈ చిత్రంలో పాత్రలు వాటి మధ్య సంఘర్షణ మరింత బలంగా ఉంటుంది. ముఖ్యంగా పుష్పరాజ్, భన్వర్ సింగ్ షెకావత్‌ల క్యారెక్టరైజేషన్, తెరపై వాటి ఎగ్జిక్యూషన్, వారికి ఎదురయ్యే పరిస్థితులు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ఈ సినిమా తర్వాత చాలా ఆసక్తికర ప్రాజెక్ట్‌లు వరుసలో ఉన్నాయి' అని పేర్కొన్నారు.



# సైతాన్ విజయంపై జ్యోతిక ఆనందం




దక్షిణాది కథానాయిక జ్యోతిక 25 ఏళ్ల తర్వాత బాలీవుడ్‌లో చేసిన సినిమా 'సైతాన్'. ఇందులో ఆమెతో పాటు అజయ్‌దేవగణ్ , ఆర్.మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. వికాశ్ భల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 8న విడుదలై మంచి వసూళ్లు రాబడుతోంది. బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల మైలురాయిని అధిగమించిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఈ సినిమా విజయం సందర్భంగా నటి జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రబృందంతో ఉన్న వీడియో షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'శైతాన్ అంచనాలు నిజం చేస్తూ విజయం సాధించింది. చిత్రబృందానికి అభినందనలు. కొన్ని సినిమాలు గమ్యస్థానాలు మాత్రమే. కాన్నీ ÷తాన్ జ్ఞాపకాలు, సృజనాత్మకత, ప్రతిభ ముఖ్యంగా చిరకాల స్నేహితులతో చేసిన ప్రయాణం. ఇంత గొప్ప చిత్రంలో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. నిర్మాణ సంస్థలు అజయ్‌దేవగణ్ ఫిల్మ్స్, పనోరమా స్టూడియోస్, జియో స్టూడియోస్‌కు కృతజ్ఞతలు అని జ్యోతిక పేర్కొన్నారు. కబీర్(అజయ్ దేవగణ్) తన కుటుంబంతో కలిసి సరదాగా గడిపేందుకు ఫామ్‌హౌస్‌కు వెళ్తాడు. దారి మధ్యలో దాబా వద్ద వనరాజ్ (ఆర్. మాధవన్) పరిచయమవుతాడు. అయితే అదేరోజు రాత్రి కబీర్ ఫామ్‌హౌస్‌కు వచ్చి ఫోన్ ఛార్జింగ్ అయిపోయిందని ఛార్జర్ కావాలని అడుగుతాడు. అలా ఆ ఇంట్లోకి ప్రవేశించిన వనరాజ్, కబీర్ కుమార్తె జాన్వీ(జాంకీ)ని హిప్నటైజ్ చేస్తాడు. అప్పటి నుంచి వనరాజ్ ఏం చెబితే జాన్వీ అదే చేస్తుంది. ఈ వనరాజ్ ఎవరు కబీర్ కుటుంబాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నాడు? అతని బారిన పడిన జాన్వీని కాపాడటానికి కబీర్ కుటుంబం ఏం చేసింది?..తదితర అంశాలతో ఈ సినిమాను తెరకెక్కించారు.

# మావోయిస్టు ఇలాకాలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా పోలీస్ బాస్

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాటు

పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



చింతూరు,మార్చి21(శ్రీచక్ర):
చింతూరు ఏజెన్సీలోని ఛత్తిష్ ఘడ్,ఆంధ్ర,తెలంగాణ సరిహద్దు ఆటవి ప్రాంతంలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం పరిశీలించడం జరిగింది.మావోయిస్టు ఇలాకాగా చెప్పుకునే ఏడుగురాళ్లపల్లి,పేగ పంచాయతీల పరిధిలోని అల్లిగూడెం,పేగ, ఏడుగురాళ్లపల్లి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.ఎన్నికల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను చింతూరు పోలీస్ అధికారులకు ఎస్పి తుహిన్ సిన్హా తెలియజేశారు.మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ఈ ప్రాంతాలలో ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ఈ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఓటింగ్ లో పాల్గొని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చింతూరు పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే చింతూరు మండలంలోని సింగన్నగూడెం, తుమ్మల ,సరివెల,బొడ్డుగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ తుహిన్ సిన్హా పరిశీలించి, మౌలిక సదుపాయాల ఏర్పాటును అడిగి తెలుసుకున్నారు.ఓ ఎస్ డి రంపచోడవరం కె.వి మహేశ్వర రెడ్డి,చింతూరు సిఐ గజేంద్ర కుమార్,ఎస్సై శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం

-పేదలందరికీ ఇళ్లు పథకంతో మురిసిన జనం

-టీడీపీ హయాంలో ఒక్క ఇల్లూ ఇవ్వని చంద్రబాబు

-హుద్‌హుద్ ఇళ్ల పేరుతో పచ్చ నేతల దోపిడీ పర్వం

-పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వడం అంటే..



అనకాపల్లి: సొంత ఇల్లు... పేదల ఆత్మగౌరవ సూచిక. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇంటి స్థలం కాగితం చేతికివ్వడం అంటే ఆత్మగౌరవ పతాకాన్ని వారి చేతికిచ్చినట్లే. ఎందరో అభాగ్యుల దుర్భర జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు'పథకం వెలుగులు నింపుతోంది.ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో 58,626 మంది మహిళల పేరిట ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లను నిర్మింపజేస్తోంది. ఇదంతా ఉచితమే. పేదల మీద భారం లేకుండా సొంత ఇంటి కలను నిజం చేసే బాధ్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారు. ఒక్క రూపాయి ఖర్చులేకుండా ప్రభుత్వం వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది.

682 లే అవుట్లలో నిర్మాణాలు
అనకాపల్లి జిల్లాలో మొత్తం 682 లేఅవుట్లలో జగనన్న ఇళ్లు నిర్మిస్తున్నారు. 34,431 ఇళ్ల పట్టాలను ఉచితంగా పంపిణీ చేశారు. 24,195 మంది లబ్ధిదారులు తమ సొంత స్థలాల్లో నిర్మాణం చేపడుతున్నారు. అంతేకాకుండా ఒక్కో ఇంటికి రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించింది. 18,738 ఇళ్లు పూర్తవ్వగా.. పురోగతిలో 36,029 ఇళ్లు ఉన్నాయి. పూర్తయిన ఇళ్లకు ఇప్పటివరకూ రూ.445.54 కోట్లు ప్రభుత్వం ఇచ్చింది. ప్రభుత్వం కల్పించే మౌలిక వసతుల వ్యయం కలిపితే ఇంటి స్థలం, ఇల్లు ఖరీదు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఉంటుంది. ఈ కాలనీలు ఊర్లుగా రూపుదిద్దుకుంటున్నాయి.

# నిర్బంధ పన్నువసూళ్ళు అయితే చేస్తారు.

.. కానీ మంచినీళ్లు మాత్రం ఇవ్వరా?
గూడూరు పట్టణ ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యమా
అంటున్న టిడిపి కార్యకర్తలు



గూడూరు రూరల్ మార్చి 21 (శ్రీ చక్ర):
పట్టణ ప్రజలకు త్రాగు నీరు అందించకుండా మునిసిపల్ అధికారులు కలాయాపనం చేయడం పై మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించిన నాయకులు మీడియాతో మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గత మూడు రోజుల నుండి నీటి సరఫరా లేక గూడూరు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పగిలిన పైపులైన్లు యుద్ధం ప్రాతిప్రదికన బాగు చేయాల్సి ఉండగా, మీనమేషాలు లెక్కేసుకుంటూ నీటి సరఫరా పునరుద్ధరించడానికి ఇంకా రెండు రోజులు పడుతుంది అని చెప్పడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుంది.
పట్టణ ప్రజలు మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ నాయకులు కూడా ఉదాసీనంగా వ్యవహరించడం శోచనీయం.
వారం రోజుల నుండి పైపులైన్లు పగిలిపోయి నీటి సరఫరా సరిగా లేక పట్టణ ప్రజలు దాహార్తితో అల్లాడిపోతుంటే మున్సిపల్ అధికారులు చోద్యం చూడడం విచారకరం నిధులు లేమి తో పైప్ లైన్లు పునరుద్ధరించలేక ఇబ్బందులకు గురవుతున్నామని చర్చించుకోవడం ప్రభుత్వ వైఫల్యం తీవ్రంగా స్పష్టము అవుతుంది. ఈ మార్చి నెలలో ఆస్తి పన్నులు కొళాయి పన్నులు ఇతర వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి రావాల్సి ఉండగా వాలంటీర్లతో సచివాలయ సిబ్బందితో స్పెషల్ టీం లు ఏర్పాటు చేయించి మైకులు పెట్టి పన్నులు కట్టండి అంటూ ప్రచారం చేస్తూ, ప్రజల వద్ద నుంచి ఒత్తిడి చేసి పన్ను వసూలు చేసే దాంట్లో ఉన్నంత ఉత్సాహం పైపులైన్లు పగిలిపోతే వాటిని బాగు చేసి పట్టణ ప్రజలకు నీరు అంధించాల్సిన దాంట్లో తమ బాధ్యతను విస్మరించడం మునిసిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా మిగిలిపోతుంది.ఈ పన్ను వసూళ్ల ద్వారా వచ్చే డబ్బులు అంతా ఏం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రశ్నిస్తున్నామన్నారు రేపటిలోగా నీటి సరఫరాని పునరుద్ధరించి పట్టణ ప్రజలకు నీరు అంధించకపోతే ఎల్లుండి పట్టణ ప్రజలతో కలిసి మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని, కావున వెంటనే మున్సిపల్ అధికారులు నీటి సరఫరాని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,బిల్లు చెంచురామయ్య,జనార్ధన్ రెడ్డి,చంద్రమౌళి, ఏసుపాక పెంచలయ్య,కస్తూరి గురవయ్య,సుబ్బయ్య,యువత సునీల్, సందీప్, దయాకర్,వెంకట సాయి, రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు పరార్!

హైదరాబాద్: గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది.ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే.2018 నుంచే అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. ఇజ్రాయిల్ నుంచి అత్యాధునిక ఉపకరణాలు ఖరీదు చేయగా, రామ్ గోపాల్ కన్సల్టెంట్, అడ్వైజర్‌గా వ్యవహరించారు. ఆదిలాబాద్ ఘర్షణ సమయంలో అక్కడ వినియోగించినట్లు గుర్తించారు. ప్రణీత్‌రావు కేసులో మరో నలుగురికి నోటీసులు జారీ చేశారు.కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ఈ ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఇదిలా ఉంటే.. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. అందులో భాగంగానే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని ప్రభాకర్ బలమైన ఆరోపణ కూడా ఒకటి ఉండడం గమనార్హం.

# పురపాలకసంఘం వైఫల్యం వల్లనే నేడు గూడూరులో నీటి సరఫరాకు అంతరాయం

-మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



గూడూరు,మార్చి 21(శ్రీ చక్ర): త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టి గూడూరు ప్రజలకు త్రాగు నీరు ఇవ్వకపోతే ప్రజలతో కలసి మునిసిపాలిటీని ముట్టడి చేస్తామని మాజీ శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్ తన స్వగృహం నందు మీడియాతో వెల్లడించారు. నిర్బంధ పన్నువసూళు అయితే చేస్తారు,కానీ మంచినీళ్లు మాత్రం ఇవ్వరా? గూడూరు పట్టణ ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యమా! అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గూడూరు పట్టణంలో గత మూడు రోజుల నుండి నీటి సరఫరా లేక గూడూరు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పగిలిన పైపులైన్లు యుద్ధం ప్రాతిపదికన బాగు చేయాల్సి ఉండగా, మీనమేషాలు లెక్కించుకుంటూ నీటి సరఫరా పునరుద్ధరి ంచడానికి ఇంకా రెండు రోజులు పడుతుంది అని చెప్పడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు.15 ఏళ్ల క్రితం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి కండలేరు నుండి గూడూరు పట్టణానికి నీరంధించేందుకు పైప్ లైన్ వేసి ఆ పైప్ లైన్ ద్వారా వేములపాలెంలో నీటిని ప్యూరిఫై చేసి పట్టణానికి అందించేవారు.కానీ వారం రోజుల నుండి పైపులైన్లు పగిలిపోయి నీటి సరఫరా సరిగా లేక పట్టణ ప్రజలు దాహార్తితో అల్లాడిపోతుంటే మున్సిపల్ అధికారులు చోద్యం చూడడం విచారకరమన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేసుకుని ఉండాల్సి ఉండగా, అవేమీ పట్టనట్లు మునిసిపల్ అధికారులు సాకులు చెబుతూ, నిధులు లేమి తో పైప్ లైన్లు పునరుద్ధరించలేక ఇబ్బందులకు గురవుతున్నామని చర్చించుకోవడం ప్రభుత్వ వైఫల్యం తీవ్రంగా స్పష్టము అవుతుంది.ఈ మార్చి నెలలో ఆస్తి పన్నులు కొళాయి పన్నులు ఇతర వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి రావాల్సి ఉండగా వాలంటీర్లతో సచివాలయ సిబ్బందితో స్పెషల్ టీం లు ఏర్పాటు చేయించి మైకులు పెట్టి పన్నులు కట్టండి అంటూ ప్రచారం చేస్తూ, ప్రజల వద్ద నుంచి ఒత్తిడి చేసి పన్ను వసూలు చేసే దాంట్లో ఉన్నంత ఉత్సాహం పైపులైన్లు పగిలిపోతే వాటిని బాగు చేసి పట్టణ ప్రజలకు నీరు అంధించాల్సిన దాంట్లో తమ బాధ్యతను విస్మరించడం మునిసిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా మిగిలిపోతుంది. ఈ పన్ను వసూళ్ల ద్వారా వచ్చే డబ్బులు అంతా ఏం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రశ్నిస్తున్నామన్నారు.గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పాలకమండలి ఆధ్వర్యంలో ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి దానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా అంతరాయం వలన పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకునేవారు. ఇప్పుడు పాలకమండలి లేని లోటు మరియు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా తెలుస్తోంది. దీనిని తెలుగుదేశం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామమన్నారు. రేపటిలోగా నీటి సరఫరాని పునరుద్ధరించి పట్టణ ప్రజలకు నీరు అంధించకపోతే ఎల్లుండి పట్టణ ప్రజలతో కలిసి మునిసిపల్ కార్యాలయాన్ని బిందెలతో ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు నీటి సరఫరాని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# రాజనేని ట్రస్ట్ మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు

గూడూరు, మార్చి 21( శ్రీ చక్ర):



చిల్లకూరు మండల పరిధిలోని వరగలి క్రాస్ రోడ్డు,పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం లాగే వేసవి తాపానికి తీర్చేందుకు, రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాలను ట్రస్ట్ అధ్యక్షులు రాజనేని పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,అక్కడ ఉన్న ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎండలు ఎక్కువగా ఉండడం వలన పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాను ఏర్పాటు చేయడం జరిగిందని,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాబు. భాస్కర్.చంద్రయ్య నాయుడు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎన్డీయే కూటమి విజయం తథ్యం

-బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం లో కూటమి నాయకులు వెల్లడి



గూడూరు,మార్చి 21(శ్రీ చక్ర):బీజేపీ, టీడీపీ, జేఎస్పీల కలయిక సూపర్ హిట్ కాంబినేషన్ అని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు. గురువారం గూడూరు మధురెడ్డి కాలనీలో బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బీజేపీ, జనసేన నాయకులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ రెడ్డి,
జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు అరికట్ల బాలకృష్ణమనాయుడు, మనోజ్ కుమార్, భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, వేముల సునీల్, దువ్వూరు రవీంద్ర రెడ్డి, రాజేష్, వెంకటేష్, శివ ప్రసాద్ గౌడ్, తీగల చంద్రశేఖర్, పేటేటి చంద్రనీల్, గుమ్మడి వెంకటేశ్వర్లు యాదవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జాబితాలో 'తమిళిసై'.. అక్కడ నుంచే పోటీ..



ఇటీవల తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన 'తమిళిసై సౌందరరాజన్' బీజేపీలో చేరారు. చెన్నైలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, అన్నామలై, ఎల్.మురుగన్ సమక్షంలో పార్టీలో చేరారు.ఆమెకు తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై సభ్యత్వ కార్డును కూడా అందజేశారు.నేడు (మార్చి 21) బీజేపీ తమిళనాడు రాష్ట్రానికి చెందిన 9 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను గురువారం సాయంత్రం అధికారికంగా విడుదల చేసింది. ఇందులో చెన్నై సౌత్ నుంచి మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బరిలోకి దిగుతున్నట్లు పేర్కొన్నారు.వెల్లూరు నుంచి డాక్టర్ ఏసీ షణ్ముఘం, కృష్ణగిరి నుంచి సీ నరసింహ, నీలగిరి నుంచి డాక్టర్ ఎల్ మురుగన్, కోయంబత్తూరు నుంచి అన్నామలై, పెరంబలూరు నుంచి టీఆర్ పర్వేంధర్, తూత్తుకుడి నుంచి నైనార్ నాగేంద్రన్ పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది.

Printed and Published and Owned by Dr.K. HARINATH REDDY on behalf of Abhyudaya Publications, Cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist, Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist., Andhra Pradesh, RNI No. APTEL/2012/46940, Editor : Gudur Gopal, e-mail: sreechakratelugu@gmail.com.